క్లుప్తంగా

వరద బాధితులకు చేయూత



ఎమ్మెల్యేకు చెక్కులు అందిస్తున్న నాయకులు

కోదాడ రూరల్: వరద బాధితుల సహాయార్థం కోదాడ నియోజకవర్గంలోని అన్ని పీఏసీఎస్‌ల నుంచి రూ.10 వేల చొప్పున సేకరించిన విరాళాలను డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పద్మావతికి చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నంబూరి సూర్యం, కొత్తా రఘుపతి, నలజాల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల: హుజూర్‌నగర్‌లోని ఎన్ఎస్‌పీ క్యాంపు ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 27న ఎనిమిది అడుగుల మట్టి శివలింగానికి నిర్వహించే మహా రుద్రాభిషేకం కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం నేరేడుచర్లలో ఉత్సవ నిర్వాహకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కీత సుధాకర్, ఎడ్ల విజయ్, బెల్లంకొండ అమర్, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రాంమోహన్‌రావు, పాల్వాయి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మాశెట్టి సైదయ్య, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం



సభలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

మునగాల: హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలువిఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండలం జగన్నాథపురంలో ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా వెంపటి బ్రహ్మం, సభ్యులుగా షేక్ ఖాజాబీ, భూతం వెంకన్న, దైద సైదులును ఎన్నుకున్నారు. అనంతరం వెంపటి లక్ష్మయ్య, వెంపటి రాములు, అమరగాని కనకయ్య, ఎల్లావుల సైదులు సీపీఎంలో చేరారు. ఈ మహాసభలో నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, షేక్ సైదా, వి.వెంకన్న, జె.కొండారెడ్డి, బచ్చలకూరి స్వరాజ్యం, బుర్రి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల నూతన కార్యవర్గం

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ న్యూలైఫ్ చర్చిలో సోమవారం పాస్టర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కృపానందం అధ్యక్షతన పాస్టర్ల సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పీటర్ హానోక్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఆమోస్, ఉపాధ్యక్షుడిగా జాషువా, ప్రధాన కార్యదర్శిగా మోజెస్ సహాయ కార్యదర్శిగా మోజస్‌పాల్, కోశాధికారిగా ధన్‌పాల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ప్రభుకిరణ్, ఇసాక్, ఆశీర్వాదం, కోర్ కమిటీ పెద్దలుగాసుధాకర్, డేవిడ్ రాజు, దేవ సహాయం, పాల్ ఎన్నికయ్యారు.

దాడులను ఆపాలి

కోదాడ రూరల్: పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. దాడులను ఖండిస్తూ సోమవారం కోదాడలోని రంగాథియేటర్ సెంటర్‌లో నిరసన తెలిపారురు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, ప్రతాప్, రవి, వెంకన్న, చరణ్, ప్రభాకర్ ఉన్నారు.

రామాలయం నూతన ఈఓగా శంభిరెడ్డి

మేళ్లచెరువు: మేళ్లచెరువులోని శ్రీరామాలయం నూతన ఈఓగా నాగెండ్ల శంభిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈఓగా ఉన్న గుజ్జుల కొండారెడ్డి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

వరికి తెగులు.. రైతన్న దిగులు

- ఆకుముడత రోగంతో ఎండిపోతున్న పొలాలు
- ఇప్పటికే 30 శాతం వరిపైర్లకు వ్యాప్తి
- అధిక ఎండలు, వర్షాలే కారణం
- ఆందోళనలో హుజూర్‌నగర్ మండల రైతులు



హుజూర్‌నగర్ శివారులో ఆకుముడత తెగులు సోకడంతో ఎండుతున్న వరిపొలం

హుజూర్‌నగర్ రూరల్: హుజూర్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి రైతులకు కష్టకాలం వచ్చిపడింది. వరిపైర్లకు ఆకుముడత పురుగు ఆశించి పొలాలు ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎండలు ఎక్కువగా ఉండడం, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఉబ్బ తీయడంతో ఆకుముడత పురుగు బెడద తీవ్రమైంది. దీంతో నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియక వరి మొక్కలను పురుగు మందుల దుకాణాల వద్దకు తీసుకొచ్చి దుకాణదారులు చూపించి మందులు తీసుకెళ్లి పిచికారీ చేస్తున్నామని రైతులు పేర్కొంటున్నారు.

28 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో వరిసాగు

మండల వ్యాప్తంగా ప్రస్తుత వానాకాలంలో సుమారు 28 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో రైతులు వరిసాగు చేశారు. గతనెలలో వర్షాలు కురవనంత వరకు బాగానే ఉన్న వరిపొలాలకు వర్షాల అనంతరం ఆకుముడత తెగులు సోకింది. దీంతో మండలంలో సుమారు 20 నుంచి 30 శాతానికిపైగా పంటపొలాలు ఆకుముడత తెగులుబారిన పడ్డాయని అధికారుల అంచనా. 20 రోజుల నుంచి తెగులు ప్రబలిందని, ఇటీవల వర్షాలు విరామం ఇచ్చి కురుస్తుండడంతో ఆకుముడత ఎక్కువైందని వ్యవసాయాధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఎకరానికి రూ.2 వేల వరకు రసాయన మందుల పిచికారీకి ఖర్చు చేస్తున్నామని రైతులు వాపోతున్నారు. అయినా తెగులు పెరగడం తప్ప తగ్గడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

గ్రామాల్లో ఇప్పటికే వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయి వరి పంటలను పరిశీలిస్తూ తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల తెగులు ఉధృతంగా ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో సుడి దోమ వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

రెండుసార్లు మందులు పిచికారీ చేసినా తగ్గలేదు



నాకు ఉన్న మూడెకరాల్లో వరిసాగు చేయగా ఆకుముడత తెగులు సోకి ఆకులు మొత్తం ఎండినట్లు అవుతున్నాయి. దీంతో రెండుసార్లు మందులు పిచికారీ చేశాను. అయినా ఆకులు ఎండిపోవడం తగ్గడం లేదు.

– మాదుగుల పరశురాం, రైతు, మాచవరం

అధికారుల సూచనలతో మందులు పిచికారీ చేయాలి



వరిలో ఆకుముడత తెగులు, కాండం తొలుచు పురుగు ఆశించినా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారీ చేయాలి. ఆకుముడత నివారణకు కార్డప్ హైడ్రోక్లోరైడ్ 50 శాతం మందును ఎకరానికి 400 గ్రాములు, కాండం తొలుచు పురుగుకు క్లోరాస్ ట్రినిప్రోల్ 18.5 శాతం మందును ఎకరానికి 60 మి.మీ లేదా ఫ్లూజెండమైడ్ 39.35 శాతం మందును 80 మి.లీటర్లను ఏడు రోజులు వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.

– రావిరాల స్వర్ణ, మండల వ్యవసాయ అధికారి, హుజూర్‌నగర్

మంత్రి ఉత్తమ్‌కు నాయకుల పరామర్శ



హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్‌ను పరామర్శిస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

కోదాడ, హుజూర్‌నగర్, హుజూర్‌నగర్ రూరల్, కోదాడ రూరల్, చిలుకూరు: రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం కోదాడ మండలానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్‌లు, జిల్లా ప్రెస్‌క్లబ్ సభ్యులు, హుజూర్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు, చిలుకూరు మండల కాంగ్రెస్ నాయకులు, హుజూర్‌నగర్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హైదరాబాద్‌లో మంత్రితోపాటు ఎమ్మెల్యే పద్మావతిని కలిసి పరామర్శించారు. పురుషోత్తమరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, చిమిర్యాల చైర్మన్ కొత్తా రఘు, ఎర్రవరం చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, అలుగూరి హరినాథ్‌బాబు, సతీష్, మేకపోతుల వెంకటేశ్వర్లు, లంకెల దశరథరామిరెడ్డి, నాయకులు గగ్గినపల్లి సుదర్శన్‌రెడ్డి, హుజూర్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు మంజుల హరిబాబు, ఫణికుమార్, జక్కుల వీరయ్య, పీఏసీఎస్ చైర్మన్ జక్కుల నరేందర్, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, రామరాజు, పర్వతాలు, ముస్తఫా అక్బర్, చిలుకూరు మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, బండ్ల కోటయ్య, మాజీ సర్పంచ్ వట్టికూటి నాగయ్య, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, సొసైటీల డైరెక్టర్లు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దొంతగాని రమేష్, మిర్యాల శ్రీనివాసరావు, మధు, వెంకట్‌రెడ్డి, వెంకటేష్, రమేష్, ఆదినారాయణ, నరేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

గరిడేపల్లి: గరిడేపల్లికి చెందిన చిక్కుల నాగరాజు ఆరేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో అతనితో పాటు 2004–05లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు సోమవారం అతని కుమార్తె హైందవి పేరు మీద రూ.50,500 ఫిక్స్‌డ్ చేసి అతడి భార్య పద్మకు డిపాజిట్ పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు స్నేహితులు పాల్గొన్నారు.

సీతారామయ్య వర్ధంతి

గరిడేపల్లి: వెలిదండ గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మేదరమెట్ల సీతారామయ్య 27వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. సీపీఎం నేత పారేపల్లి శేఖర్ హాజరై సీతారామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్‌కె యాకూబ్, సోమయ్య, పల్లె వెంకట్‌రెడ్డి, సైదులు, మైబెల్లి, మీసాల మట్టయ్య, లక్ష్మయ్య, సారెడ్డి సైదిరెడ్డి, అర్జున్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మునగాల : అధికారులతో సమీక్షిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు

మునగాల: ప్రస్తుత వానాకాలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు సమాయత్తం కావాలని మునగాల తహసీల్దార్ వి.ఆంజనేయులు అన్నారు. సోమవారం మునగాల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు సూచనలు చేశారు. సమీక్ష సమావేశంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, డీటీ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, పీఏసీఎస్‌ల సీఈఓలు పాల్గొన్నారు.

మోతె: వానాకాల వరి ధాన్యం కొనుగోళ్లపై సోమవారం మోతె తహసీల్దార్ కార్యాలయంలో ఏఓలు, ఏఈఓలకు, ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంఘమిత్ర మాట్లాడుతూ మండలంలో 19 ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దొడ్డు వడ్లకు క్వింటాకు రూ.2,300, సన్నాలకు రూ.2,300లతో పాటు రూ.500లు బోనస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలో త్వరలో వరికోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ధృవకుమార్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వ్యవసాయశాఖ, రెవెన్యూ, మండల సమాఖ్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొండాపురం, చిలుకూరులో ఐకేపీ, పాలెఅన్నారం, బేతవోలులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. సమీక్షలో డీటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతయ్య, శ్వేత, ఏఓశ్రీధర్, ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష, మండల సమాఖ్య ఏపీఎం దుర్గాప్రసాద్, సీసీలు కందుకూరి గురుమూర్తి, స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

రంగస్థల కళాకారులను ఆదుకోవాలి



బాలశౌరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ అప్పయ్య, కళాకారులు

మఠంపల్లి: సమాజంలోని రుగ్మతలను తమ కళారూపాలతో గ్రామ సీమలకు తెలియజేస్తున్న రంగస్థల కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య కోరారు. సోమవారం మఠంపల్లిలో జ్యోతి ప్రకాష్ యువజన నాట్యకళామండలి ఆధ్వర్యంలో జరిగిన బుర్రకథ కళాకారుడు బోనగిరి బాలశౌరయ్య 36వ వర్ధంతిలో ఆయన పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు వీరంరెడ్డి, వెంకటరెడ్డి, ధర్మూరి వెంకటేశ్వర్లు, కంబాలశ్రీను, బోనగిరి ప్రకాష్‌బాబు, జగన్‌మోహన్‌రెడ్డి, బీవీ రామారావు, కొత్తా భద్రయ్యాచారి, గుండువెంకటేశ్వర్లు, షేక్ ముస్తఫా, ఖాశిం, సంజీవరెడ్డి, వెంకటశివ, జాలకిరణ్, కృష్ణారెడ్డి, హనుమారెడ్డి, ఆనంద్, జోసుబాబు పాల్గొన్నారు.

రచ్చకెక్కిన కార్యదర్శుల బదిలీ వ్యవహారం


- విధులకు రాకపోవడంతో ఇబ్బందుల్లో యాతవాకిల్ల గ్రామస్తులు
- తాజాగా వెలుగులోకి పంచాయితీ

మఠంపల్లి: మండలంలో ఇద్దరు గ్రామ పంచాయతీ కార్యదర్శుల బదిలీ వ్యవహారం రచ్చకెక్కింది. ఈ విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. యాతవాకిల్ల జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా నరేష్ మూడేళ్ల నుంచి పనిచేస్తున్నారు. అయితే ఇటీవల ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో అధికారుల పొరబాటు వల్ల యాతవాకిల్ల కార్యదర్శి పోస్టును ఖాళీగా చూపించారు. దీంతో మండలంలోని చౌటపల్లిలో ఓపీఎస్ కార్యదర్శిగా పనిచేస్తున్న కవిత యాతవాకిల్లకు బదిలీపై వచ్చారు. తనకు నాలుగేళ్ల సర్వీస్ పూర్తికాకుండానే తనను ఎలా బదిలీ చేస్తారంటూ నరేష్ ఈనెల 3న యాతవాకిల్ల కార్యదర్శిగా జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు పొంది మండల పరిషత్‌లో జాయిన్ అయ్యారు. ఈ క్రమంలో కవితను ఇదే మండలంలోని తుమ్మలతండా కార్యదర్శిగా బదిలీ చేశారు. అయితే గ్రామంలోని నాయకులు కార్యదర్శులుగా నరేష్ ఉండాలని ఒకవర్గం, కవిత ఉండాలని మరొక వర్గం పట్టుబడుతోంది. దీంతో ఇరువురు కార్యదర్శులెవరూ విధులకు హాజరు కాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై ఇన్‌చార్జి ఎంపీఓ ప్రవీణ్ వివరణ కోరగా యాతవాకిల్ల కార్యదర్శిగా తిరిగి నరేష్ జాయిన్ అయ్యారు. కవిత ఇంకా తుమ్మలతండాలో జాయిన్ కాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కాగా నరేష్ విధులకు వెళుతున్నట్లుగా ఈనెల 7న సమాచారం ఇచ్చారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

• మహాచండీదేవిగా దుర్గామాత



హుజూర్‌నగర్ : మహాచండీ దేవి అలంకరణలో అమ్మవారు



మేళ్లచెరువులో..



నేరేడుచర్ల : శివాలయంలో మహాచండీదేవికి పూజలు చేస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ : చండీ యాగంలో పాల్గొన్న భక్తులు



గరిడేపల్లి: కీతవారిగూడెంలో కంకుమార్చనలో మహిళలు



మునగాల: నారాయణ గూడెంలో అన్నదానం చేస్తున్న సీఐ రామకృష్ణారెడ్డి



హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న నాగన్నగౌడ్

మేళ్లచెరువు శివాలయంలో విశేష పూజలు



చిన్న శ్రీశైలాన్ని సత్కరిస్తున్న ఆలయ సిబ్బంది

మేళ్లచెరువు: మండలంకేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామిని సోమవారం రాష్ట్ర యాదవ సంఘం నాయకుడు, సినీ నిర్మాత చిన్న శ్రీశైలంయాదవ్ దర్శించుకున్నారు. ఆలయంలో విశేష పూజలు నిర్వహించగా ఆయనను అర్చకులు ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కొండారెడ్డి, అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ, కొండారెడ్డి, యాదవ సంఘం నాయకులు జూనెబోయిన గురుస్వామి, గురవయ్య యాదవ్, శంకర్, శ్రీనివాస్, శంభయ్య, భక్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు



కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం బతుకమ్మ ఆడుతున్న మహిళలు – కోదాడ రూరల్

కలుషిత నీరు తాగొద్దు

హుజూర్‌నగర్ (చింతలపాలెం): ప్రజలు కలుషిత నీరు, ఆహారం తీసుకోవద్దని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్ అన్నారు. డయేరియా కేసులు నమోదైన చింతలపాలెంలోని పలువురి ఇళ్లను సోమవారం ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామంలో డయేరియా అదుపులోకి వచ్చే వరకు వైద్యశిబిరం కొనసాగిస్తామ న్నారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో ఇంటింటికి సర్వే చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'సాగర్ సిమెంట్స్' సహకారం మరువలేనిది

మఠంపల్లి: పాఠశాలల బలోపేతానికి సాగర్ సిమెంట్స్ యాజమాన్యం అందిస్తున్న సహకారం మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆదూరి కిషోర్‌రెడ్డి అన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పరిశ్రమ యాజమాన్యం రూ.3.30లక్షల వ్యయంతో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో సోమవారం చేపట్టిన ఫ్లోరింగ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతల వీరబాబు, అధికారులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో కాలిన ఫ్యాన్లు

నడిగూడెం: మండలంలోని రామాపురంలో సోమవారం భారీ ఈదురు గాలులతో కూడిన చిన్నపాటి వర్షం కురిసింది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సింగారెడ్డి ఇంటి వెంట ఉన్న ప్రహరీ పక్కన ఉన్న 11 కేవీ విద్యుత్‌లైన్‌పై పిడుగు పడింది. దీంతో పలువురు ఇళ్లల్లోని ఫ్యాన్‌లు, టీవీ సెటప్ బాక్స్‌లు, కేవీ లైన్ ఇన్సులేషన్‌లు కాలిపోయి స్వల్ప ఆస్తినష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నేరేడుచర్ల: నేరేడుచర్ల పరిధిలోని రామాపురంలో గల మరియానంద స్కూల్ పక్కనే ఉన్న నిరుపేద వృద్ధులు అవుల కిష్టయ్య, వీరమ్మ దంపతులకు సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, యూసుఫ్, విశ్వనాథం, శ్రీను, సత్యనారాయణ, లూకాస్ పాల్గొన్నారు.

• అ'పూర్వ' సమ్మేళనం



హుజూర్‌నగర్ రూరల్ : లింగగిరి హైస్కూల్‌లో సోమవారం సమ్మేళనం అయిన 2007-08 బ్యాచ్ టెన్త్ విదార్థులు, నాటి ఉపాధ్యాయులు



మునగాల : కొక్కిరేణి హైస్కూల్‌లో 1992-92 బ్యాచ్ విద్యార్థులు



గరిడేపల్లి: కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు, నాటి ఉపాధ్యాయులు

డీజేలపై ప్రభుత్వం నిషేధం ఎత్తివేయాలి



నిరసన తెలుపుతున్న డీజే నిర్వాహకులు

కోదాడ రూరల్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో డీజేలను నిషేధించడంతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని డీజే నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ సోమవారం కోదాడ పట్టణంలో డీజే నిర్వాహకులు శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డీజేలపై నిషేధం ఎత్తివేయాలని కోరారు. తమ సమస్యలను తెలిపేందుకు ఎమ్మెల్యేను కలిసేందుకు వెళ్తున్న డీజే నిర్వాహకులను పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్‌కు చెందిన పలువురు డీజే నిర్వాహకులు ఉన్నారు.

నిరుపేదకు అండగా ఎంజీఎఫ్

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన బైరం వెంకన్నకు నెలవారీ పంపిణీలో భాగంగా సోమవారం ముత్తూట్ గోల్డ్ ఫైనాన్స్ (ఎంజీఎఫ్) ఆధ్వర్యంలో రూ.1,500 అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఎంజీఎఫ్ బ్రాంచ్ మేనేజర్ నరేష్, యోహాన్, రామకృష్ణ, సైదులు, అశోక్, ప్రవీణ్, కాంతయ్య పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

మునగాల: మునగాలలో వీధిలైట్లు లేని చోట్లలో తక్షణమే లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గంధం సైదులు కోరారు. ఈమేరకు ఆయన సోమవారం గ్రీవెన్స్‌డేలో తహసీల్దార్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి వి.ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు.